Regd No. N. 45 / M 3813

విడిపత్రిక ౦-౧-౦

గోలకొండ పత్రిక

1-2-477 ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౬ ● హైదరాబాదు దక్కన్ ఫా. శ. ౧౩౫౧ చిత్రభాను ఆషాఢ శు|| 3 (౧౬-౭-౧౯౪౨) గురువారము ● సంచిక ౨౧

డోనెట్జు రంగములో రష్యనులకు విషమస్థితి

చైనాలో జపానీయ సేనలపై ఎదురుదాడుల విజయములు

ఈజూలై ౧౦,౧౧,౧౨వ తేదులలో వివిధకేంద్రములనుండి వెడలిన యుద్ధవార్తలిట్లు వివరింపబడుచున్నవి-

బర్మా

బర్మాలో జపానీయుల వశములోనుండు ప్రదేశములపై బ్రిటిషువిమానాలు జూలై ౯,౧౦వ తారీకులలో బాంబులను వేసినవి- మైయిక్త్యానదీ ప్రాంతములో గంగవద్దను, చిన్విన్నదీ ప్రాంతములో మింగిన్, కానిలను స్థానములవద్దను, మార్టిన్, మార్లిన్ అనుపోట్ల వదలలిమిదను మాండలే-మైయిట్కినా-ఈజా రైలుబాటమీదను బ్రిటిషు విమానాలు బాంబులను వేసినవి-

జూలై ౧౦వ తారీకులలో బ్రిటిషువిమానాలు చిన్విన్నదిపైపోవుచుండు జపానుపడవలమీదను బాంబులను వేసినవి.

భారతదేశములో మూలస్థానము ఏర్పాటుచేసికొనియుండు అమెరికనువిమానాలు జూలై ౯, ౧౦వ తారీకులలో మైయిట్కినా యందలి జపానీయ విమానాశ్రయమునపై బాంబులను వేసి జపానీయవిమానాశ్రయమును ధ్వంసపరచినవి-

చైనా

చైనాలో చేకియాంగరాష్ట్రమందు లిపు ఇవద్దను జపానీయసేనలు ప్రక్కగాచొచ్చి చేకియాంగ్-కియాంగ్సీ రైలుబాట... [illegible] ... చైనాసైన్యము జపానీయులను వెళ్ళగొట్టినది ...

[illegible]

ఈశాన్యమునుండిన జపానీయసేనలపై దెబ్బలను తీయుచుండిన చైనీయసేనలు ముందుకుసాగగలిగినవి- జూన్ ౧౦వ తారీకునాటికి ఆక్రమించినపట్టణమును వశపరచుకొన్న తరువాత జపాను సేనలు జూలై ౧౦వ తారీకునాటికి అక్కడికి ౧౫ మైళ్ళపై బుడికిలలోనుండు చొచ్చినచోట ఆక్రమించి అక్కడినుండి కొద్దిగా ఉత్తరముఖముగపోవుచు ... జపానీయసేనలపై దెబ్బతీయజూచుచున్నవి-

[illegible]

ఆస్ట్రేలియా

ఆస్ట్రేలియాకాన్యగినీలో ఇప్పుడు అమెరికా సేనలు ఆస్ట్రేలియాభూభాగమునందు రక్షణచేయుచున్నవట. ఆస్ట్రేలియాపక్షమువారివిమానాలు ...

ముజపానీయస్థలాలపైపో పరిశీలనలను మ్రొక్కిచేసినవి- జూలై ౧౧,౧౨వ తేదిలను మరల జూలై ౧౧వ తారీకున చర్యలను ప్రారంభించినవి. బ్రిటిషుసేనలు ఎల్ అలమీనుకు ఉత్తరంలో పదమటిపైపుగా ఆయిదుమైళ్ళదూరము ముందుకుపోయి ఇటలీపైనికులను తేకులను ఖైదుచేయుటయేకాక యుద్ధసామగ్రినిపరమునుకొని ఆఆయుమైళ్ళ ప్రదేశములో ఇప్పుడు కట్టుదిట్టములు చేసికొనుచున్నవి- జర్మనుపక్షసేనలు ఆచేరో జూ బ్రిటిషుసేనలకు ఎల్ అలమీనుకు దక్షిణములో తూర్పువైపుగా సాగినవి- వాటిజోలికి బ్రిటిషుసేనలుపోలేదు- ఇప్పుడు జర్మనుసేనలు అయాక్రమణమును కొన్నట్లు కనిపించుచున్నదట- బ్రిటిషుసేనల అగ్రభాగములపై జర్మనువిమానాలును, జర్మనుపక్షము వారివిమానాశ్రయాలున్నగువాటిపై బ్రిటిషు విమానాల దాడులు తీవ్రముగా సాగినవి. జర్మను సేనలను మోసికొనిపోవుచున్న విమానాలను బ్రిటిషువారి పైటరువిమానాలు క్రిందికి కూల్చినవి. ఇప్పుడు జూలై ౧౪వ తేదినుండి ఏపక్షమువారి ప్రదేశములయందు అపక్షమువారు సన్నాహములను చేసికొనుచు ముందుపోరాటమునకై ఎదురుచూచుచున్నారు-

... సముద్రంలో జూను ౩౦వ తేదిన ఒక అమెరికనునౌకా టార్పెడోదెబ్బచే మునిగినది ...

[illegible]

రష్యా

రష్యాలోయుద్ధరంగములో రష్యనుసేనలకు ... విషమస్థితి ...

[illegible]

గమనింపదగిన విషయాలు

అమెరికాసంయుక్తరాష్ట్రముల ప్రభుత్వము ఇప్పుడుయుద్ధానికి ౩౩౦౦కోట్ల డాలర్లను వ్యయము చేయుచున్నారు-ఒక డాలరకు సాధారణము మూడున్నర [కల్దారు] రూపాయిలధర- ఆలెక్క చొప్పునవారు ఏటేట ౧౧౫౫౦ కోట్ల రూపాయీలు వ్యయము చేయుచున్నారు-ఈ సంవత్సరం ౪౦౦౦౦కోట్ల డాలర్లు వ్యయము చేయుదురు-అనగా ౧౪౦౦౦౦కోట్ల రూపాయిలు-ఈ లెక్క చొప్పునవారు నెలకు ౧౧౬౬౬ కోట్ల రూపాయిలు వ్యయము చేయుచున్నారు. ప్రతిదినము ౩౮౮కోట్ల ౮౮లక్షల రూపాయిలు ఈ యుద్ధానికి గాను వ్యయము చేయుచున్నారు-

... ...

మడగాస్కరు ద్వీపము ప్రపంచద్వీపములలో మూడవది-అది ఫ్రెంచివారిది-ఆఫ్రికాకు తూర్పు తీరములో ఉన్నది- అండోరేవుపట్నము డీగో స్వారెజు అనునది కలదు- ఆప్రపంచమహాకేంద్రము లో పేరెన్నికగన్నది-ప్రపంచములోని ఓడలన్నియు అరేవులో ఇముడిపోవును-

... ...

౧౯౪౧వ సంవత్సరంలో బ్రిటిష్ దేశములోని ప్రభుత్వాదాయము ౬౩౩కోట్ల ౨౦లక్షల పౌనులు-పౌనుఒకటింటికి ౧౩.౧౦-౦. కల్దారురూపాయిల ప్రకారం లెక్కచేసితే ఇంచుమించు ౮౨౨౫ కోట్ల కల్దారు రూపాయిలగును- ఇంత పెద్దఆదాయములో ౨౫౫కోట్ల ౭౦లక్షలపౌనులు ఒకఆదాయంపన్నుమీదనే వసూలయ్యెను- మనభారతదేశము ఇంగ్లాండుకంటె ౧౨రెట్లు పెద్దది- మనయీ దేశమునుండి ప్రభుత్వాదాయము ౨౦౦కోట్ల రూపాయిల లోపుగా ఉన్నది. ... ...

యుద్ధంవచ్చినతర్వాత ఇంగ్లాడుదేశములో భోజనంకేసగొట్టుబాట్లఅయిన్ది- భోజనసామగ్రిజనులకుఇచ్చుటలో పూర్వముదానిలో ఇప్పుడు సగముకంటెతక్కువ ఇచ్చుచున్నారని యూనిట్ల తెలుపుచున్నది.

వస్తువు	ఇప్పుడిచ్చేమోతాదు	యుద్ధానికి పూర్వంమోతాదు
కొవ్వుపదార్థాలు	౭ ఔన్సులు.	౧౦౪ ఔన్సులు
చేక్ పాం.	౪ ,,	౫౪ ,,
చక్కెర	౭ ,,	౧౬
తేయాకు	౨ ,,	౨౪ ,,
మాంసం	౧ షిల్లింగుది	౨ షిల్లింగులది.
కోడిగుడ్లు-	౨నుండి ౫వరకు ౧నెలకు	౧౫ ఒక నెలకు

... ...

హిందూస్థానంలో సగటుమనిషికి ౨౧౬గజాలు, పార్లమెంటవిలాసుకేకుండా ... ౧౯౪౧సంవత్సరములో మాత్రము ౧౫౩అక్షలు ౬౩వేల బట్టవస్తువు దిగుమతి విలాసం తెలియవచ్చుచున్నది ... కశ్మీరుపంటలు ... అచ్చటవాటిని తెచ్చిచూడగా అందు లెక్క లు,కరిక్సన్లు, రూపాయిలు, యితరవిలువగల వస్తువులుంచబడియుండెను- ఈవస్తువులు ... దొరికినవారికి ... ప్రకారము ఏమియు ... నిషేపంప్రకటన కలిగియున్నది-

బ్రిటను, జర్మనీలపై విమానాల దాడులు

బ్రిటనుపై జర్మనువిమానాలదాడులు జరుగుచున్నవి- బ్రిటిషువిమానాలు జూలై ౯వ తేదిరాత్రి శత్రువులకుసంబంధించిన సముద్రభాగములో ప్రేలుడుమందులను వేసినవి. బ్రిటిషునౌకలు రెండు అమెరికనులను తీసికొనిపోవుచుండు ఆశత్రునౌకలపై దెబ్బతీయగా రెండుమునిగినవి- మరిమూడు చెడినవి.

౧౧వ తేదిరాత్రి బాల్టిక్ సముద్రతీరమునందుండు జర్మను రేవులపై బ్రిటిషువిమానాలు బాంబులను వేసినవట- అలోబాసాయంకాలము బ్రిటిషువిమానాలు డాంజిగ్ వద్ద జర్మనుజలాంతర్గామినౌకల నిర్మాణస్థలములపై చాలదీర్ఘకాలము బాంబులను వేసినవి- ఇవిముఖ్యములైనదాడులు ఇవిగాక ఇంకనుమరికొన్ని ఇతరస్థలాలపైకూడ దాడులు జరిగెను.

యుద్ధావసరాలకై ఊళ్ళ ఆక్రమణ

ప్రజలయిబ్బందులను తొలగించుటకై కర్తవ్యము

కాంగ్రెసుకార్యసమితివారి సూచనలు

వర్ధాలో జరిగిన కాంగ్రెసుకార్యవర్గసమావేశంలో యుద్ధకార్యములకు ప్రజలఆస్తులను ప్రభుత్వమువారు స్వాధీనపరచుకొను సందర్భమున గమనింపవలసినమాన్యమా (శ్రమలను వివరించుచు ప్రజలుతమహక్కులను నిలబెట్టుకొనుటకై అనుసరింపవలసిన విధానము నువివరించుచు తీర్మానముఆమోదించబడినది. ఆ తీర్మాన మిట్లున్నది—

"ప్రజలకుతెలిసినంత వరకు నౌకరులు గ్రామములను భూములను యుద్ధమునకై వదలిపోవలెనని ప్రభుత్వమువారుఆజ్ఞలను చేయుచున్నారనియు, ఇందుకుఅధికారులు ప్రజలకు న్యాయమైననష్టపరిహారమునివ్వుటలేదనియు కేవలము పడవలవల్లనే జీవనముచేయుచున్నవారి పడవలనుగూడా తీసుకొనుచున్నారనియు ఆపడవలను నాశనముచేయుచున్నారనియు అందువల్లవారికిజీవనాధారములేకుండపోవుచున్నదనియు ప్రజలసౌకర్యములకు తగిన ఏర్పాటుచేయకుండ సైనికులు మోటారులు, ట్రక్కులు యితరబండ్లు మొదలైనవాటినికూడ తీసుకొనుచున్నారనియు అందుకువారికిఖరీదు నిచ్చుటలేదనియు చాలచోట్లనుంచి సమాచారము వచ్చినదిగనుక యీవిషయములో ప్రజలనుసంరక్షించవలసినపద్ధతులను యీతీర్మానమూలముగా యీసమితివారు ప్రజలకందరికిని తెలియజేయుచున్నారు ప్రజలయిబ్బందులను తొలగించి వారిని సంతృప్తిపరచుటకు ప్రభుత్వమువారు వెంటనే తగినఏర్పాటులనుచేతురని యీసంఘమువారు నమ్ముచున్నారు—

"ప్రజలుతొందరపడి అధికారులఆజ్ఞలనుల్లంఘించగూడదు, వారితోశాంతముగా వాదించవలెను. సకలప్రయత్నములను చేయవలెను— అన్నియువిఫలమైనయెడల మాత్రమేగాని ఆజ్ఞలనుల్లంఘించరాదు— ఈకథవారికాలములోప్రకారము ప్రజలందరును దేశకాలపరిస్థితులనుబట్టి పనిచేయుచుండవలెను—

"భూములయిండ్లు మొదలైనస్థిరాస్తులను తాత్కాలికముగాగాని పూర్తిగాగాని అధికారులుపయోగపరచుకొన్నప్పుడు వాటికి న్యాయముగా తమకురావలసినధనము సంతను తమకీయ్యవలెనని ప్రజలుప్రభుత్వమువారిని కోరవలెను— భూమిఖరీదు, పంటలఖరీదు, ప్రజలకుకలిగేయిబ్బంది, మరియొకచోటికివెళ్లుటకైయ్యేవ్యయము, అలక్ష్యమువల్లకలిగేనష్టము, మొదలైనవాటినన్నిటిని గురించి ఆలోచించిదానిప్రకారము పరిహారధనమును నిర్ణయించవలెను—ఒకస్థలమును వదలిపోయిన ఒకమనుష్యుడుమరియొకస్థలములో స్థిరపడుటకుచాలా ఆలస్యముకావచ్చును— చాలావ్యయప్రయాసలు కలుగవచ్చును—

"ఒకవ్యవసాయదారునిభూమిని ఒకచోట అధికారులుతీసుకొన్నప్పుడు అతనికి మరొకచోటఅటువంటిభూమిని వారుసమకూర్చవలెను. అదిసాధ్యముకానిచో అధికారులు ఆభూస్వామికి న్యాయముగా యివ్వవలసినధనమును పూర్తిగా యిచ్చివేయవలెను. సామానుచేయుటకునుపయోగపడుచున్న మోటారులు బండ్లు మొదలైనవాటినిగూడా ఖరీదునివ్వకుండ తాత్కాలికముగా తీసుకొన్నప్పుడు వాటికి సరియైన కిరాయియివ్వవలెను. పైగా దానికెంతనష్టముకలిగిన అదంతయుగూడా యివ్వవలెను—భూమిని ప్రభుత్వమువారు తాత్కాలికముగా తీసుకొనినప్పుడు ఆభూస్వామిని ఆభూమిలో కొంతభాగమునను అధికారులుపయోగపరచుకొన్నప్పుడు మిగిలినభాగము మిక్కిలిచిన్నదిగా ఉన్నయెడల దానిలో వ్యవసాయము చేయుటకు వీలుండదుగనుక అదిన్నీ కొనుగోలు ప్రభుత్వమువారుపరచుకోవలెను— ఇండ్లనుపయోగపరచుకొన్నప్పుడు వాటిఖరీదునంతయు గృహయజమానికిచ్చివేయవలెను— ఒకగ్రామములోఒకని భూమినంతను తీసుకొని అతనియింటినిమాత్రము వదలినయెడల అతనికిజీవనాధారము లేదుగనుక అతడుకోరినయెడల ఆయింటినిగూడా ప్రభుత్వమువారు వశపరచుకొని దానికిఖరీదునుగూడా అతనికిపూర్తిగా యిచ్చివేయవలెను—

"ఒకనియింటిని ప్రభుత్వమువారు తాత్కాలికముగా ఉపయోగించదలచినయెడల దానికియివ్వవలసినఅద్దెనుపూర్తిగాఅతనికిచ్చివేయవలెను— అతడాయింటినివదలుటవల్ల కలిగినయిబ్బందికిపరిహారముగాకూడ అతనికిధనమునీయవలెను— అతనికింకొకచోటకిరాయియింటినిగూడా సమకూర్చవలెను అతడుతనసామానును క్రొత్తయింటికి తీసికొనిపోవుటకుకూడ అతనికిధనమునీయవలెను. క్రొత్తతావులో అతడుజీవించగలుగుటకు యేమొయొకవృత్తిఅభించుటకు, అనగాకొన్నినెలలవరకు అధికారులుఅతనినిపోషించుభారమునుగూడ వహించవలెను— బాధ్యతగలయొక అధికారి వెంటనే వారున్నస్థలములోనే ప్రజలకీయవలసినధనమునంతయు యిచ్చివేయుచుండవలెనుగాని దానినిమిత్తమువారు జిల్లాపట్టణమునకు రావలెనని కోరగూడదు—

"నష్టపరిహారధనము విషయములో ప్రజలకు అధికారులకుసమాధానము కుదురనియెడల అవిషయమునుపరిష్కరించుటకు యొకన్యాయవిచారణాధికారిఏర్పడవలెను— ప్రభుత్వమువారిచ్చెదమన్నమొత్తమును వారు వెంటనే ప్రజలకిచ్చి వేయవలెనుగాని న్యాయాధికారి తీర్పుచెప్పేవరకు దానినినిలిపివుంచగూడదు— ఒకయజమానిఅనుమతితో అతడుకోరినమొత్తమునంతయు అతనికిచ్చి అధికారులుఅతనిసొత్తులను వశపరచుకొనవలెను. అతడుతనసొత్తులను తనయిష్టముకచ్చినట్లుపయోగించుకొనుటకధికారులు అభ్యంతరములను కలుగజేయగూడదు—

"అధికారులు ప్రజలపడవలనుకోరిన యెడల అపడవలఖరీదు మొదలైనవిషయములలో పడవ యజమానులకు అధికారులకు తేడా కుదురవలెను— అధికారులువారికివెంటనే అభయమునిచ్చి వేయవలెను— వారుధనమునిచ్చినగాని ప్రజలుతమపడవలనువారికివశపరచగూడదు— కాలువలునదులు విస్తారముగా ఉన్నప్రాంతములలో పడవలమీద జీవనోపాధి కలుగవలెనుగనుక, అటువంటి తావులలో ప్రజలుతమపడవలను అధికారులకప్పగించ గూడదు— వారుపడవలనిచ్చినచో వారి నిత్యకృత్యాలకు ఆటంకము— పడవలమీదనే జీవనము ... అధికారులు ... ఆయితేనేమి ... వారు ... యివ్వవలెను—

"సైకిళ్ళమోటారుబండ్లు యితరబండ్లు మొదలైనవాటిని వశపరచుకొనేయెడల వాటికీఖరీదు పరిహారముల యొక్క మొత్తము వారికియిచ్చివేయవలెను— అధికారులు యివ్వవలసిన మొత్తమును పూర్తిగాయిచ్చిన ప్రజలు వాటినిఅధికారులకప్పగించవలెను,

"ఇప్పుడుతప్పకోరుటలేదు— యుద్ధకర్మలకుపయోగించుటకై ప్రజలు తమయిండ్లను ... కొరకై ... ప్రజలు ... తయారుచేయుటకు దానినిసమకూ...

నాయర్ల శస్త్ర ప్రావీణ్యము

మాష్టర్ జాన్సన్ గారు 1921లో "ఫలితమ్స్ ఆఫ్ దిమాస్టర్ ఫేవస్ కింగ్స్ ఆఫ్ దీర్స్" అను గ్రంథమును ప్రచురించినారు— దానిలోమలబారుసముద్రతీర ప్రవాసులను గూర్చి ఇట్లున్నది—

"ఈదేశపుసైనికులకు శస్త్రప్రధాన శిక్షణము ఆశ్చర్యకరమైనది— వారలందరును విద్యావంతులు, పెద్దకుటుంబములకు జన్మించి 7 సంవత్సరముల వయస్సులో వారలకు శస్త్రవిద్య నేర్పుటకై బడికి పంపబడెదరు ... వారలకు చురుకుదనము వలాఘువమును కలుగునట్లుచేయుటకై వారి అవయవములను, కీళ్లను నేర్పరులైన వారలు సాగదీసి నువ్వులనూనెతో మాలిష్ చేసెదరు. ఇందువల్ల అవి మిక్కిలి లాఘవముగలవై, వారలు తమకు ఎముకలేనట్లుగా తమశరీరమును ముందుకుపట్టినముందుకు, వెనుకకుపట్టినవెనుకకు, పైకి, క్రిందికి, చూపరుల కాశ్చర్యముగలుగునట్లు త్రిప్పగల వారలగుచున్నారు— వారలకుసర్వదా వారలశస్త్రములుసంతోషముకలిగించుచుండును— వారలు నేర్పులోను ప్రావీణ్యములోను తమకుమించినదేశములేదనుకొనుచుండురు—"

డి. హిందు

బర్మానుంచివచ్చిన బ్రిటిషువారికి ఇండియాలో ఉద్యోగాలు

పండిత కుంజ్రూగారి విమర్శ

పూనా జూలై ...

పండిట్ హృదయనాథకుంజ్రూగారు ఈదిగువ ప్రకటనచేసినారు:—

ఆగ్రా, అలహాబాద్, అలాన్నినగరములకుగాక గవర్నరులగు ఆకాశాయ విల్లెట్యల్లన, దక్షిణఇండియానుండి అక్కడకుగలకాండికులకోసరం వారి గురించి ప్రత్యక్షముగా తెలుసుకొనగోరుచున్నందుకల్లను దేశములందరికినిఆస్ఫోటనముకలుగుచున్నది— కాండికులకి ప్రభుత్వమువారేదారులుపరుతుంటినప్పుడు అంతాలో జాతిచక్షణపాటించే నేటిరోజునవర గాచారగలవని తెలియజేయుచున్నాను. భారతీయ కాండికులకు తనసాధారణమార్గమునేర్పుటకుగూడ స్థిరమైన సహాయాలు చేయబడునని నేను విశ్వసించుచున్నాను—ఇంతవరకుయెంతమంది భారతీయులు, ఆంగ్లోఇండియనులు, యూరోపియను కాండికులకు ఉద్యోగాలీయబడినవో తెలుపుటకు ప్రభుత్వమువారునిరాకరించుచున్నారు. ఉద్యోగాలవిషయంలోకూడా భారతీయులవిషయమునవెనుకకునెట్టబడుచున్నారు బర్మానుంచివచ్చిన ఎక్జిక్యూటివు, జుడీషియల్ టెక్నికల్ శాఖలకుచెందిన ఉద్యోగులకు బ్రిటిషుప్రభుత్వమువారు ఉద్యోగాలిత్తుమని వాగ్దానమొసంగిరి— ఇండియాప్రభుత్వమువారువారికి ఉద్యోగాలియ్య పూనుకొన్నట్లు తెలుస్తున్నది. ఆదేశమునుంచివచ్చిన పెద్దఉద్యోగులకు కొందరికలో చాలమంది బ్రిటిషువారలైయుండురు—వారిలో భారతీయులు బహుస్వల్పముగామందురు బ్రిటిషువారికందరికినీఈదేశప్రభుత్వమువారు పెద్దఉద్యోగాలు సమకూర్పబూనుకొని భారతీయుల విషయమున పక్షపాతంచేసినచో అంతకంటె అపకీర్తికరమైనవిషయము వేరొకటి లేదు—బర్మా ప్రత్యేకరాష్ట్రమగుటవలన ఇండియా బర్మాలలోని పెద్దఉద్యోగస్థులందరును ఒకే తరగతివారు. కానిబర్మా ఇండియానుంచి విడిబడిన అయిదేండ్లకంటె సంబంధము తెగిపోయినది. కనుక బర్మానుంచివచ్చిన పిరుద్యోగులకు ఉద్యోగాలను భారతదేశమువారిమీద భారముపడునట్లు కల్పించే హక్కు—లేదు. ఆరకమైన ఉద్యోగాలిచ్చునట్లయితే వ్యయభారమును భారతదేశముమీదకాదు వారిస్వదేశమైన బ్రిటనుమీదనే మోపవలెను— బ్రిటిషువారికిమాత్రమే మనము ఉద్యోగములనుకూర్చి కష్టపెట్టరాదు నేను కలను,

అన్నికోరుటకును పోవానికికనిపోవుటకును అధికారులుసౌకర్యములను కలుగజేయవలెను— సమీపమునపరుంటాంతముగా ఉన్న స్థలములలో ప్రజలు ఉప్పును తయారుచేయుటకు అనుమతినియ్యవలెను, వారల్లఉప్పునమ్మిన ఉపయోగముచేయకూడదు— ప్రజలకుపయోగించుముపరముగా తమపనులకుపయోగించు ఉప్పును మాత్రమే తయారుచేయవలెను.

"తమప్రాంతములను కుటుంబములను సొత్తులను కాపాడుకొనుటకు ప్రజలకందరికినీహక్కు ఉన్నదని సమితి తెలుపుచున్నది. కనుకస్వదేశరక్షణ కార్యమునందు అధికారులకుకలిగించు అవరోధములను సాగించగూడదు."

వరంగల్ జిల్లా ఆంధ్రజన సంఘం

వరంగల్ జిల్లా కార్యసమితి మానుకోటలో ది. ౧౦-౩-౭ వసభహాశేశమై యీ క్రింది ముఖ్య తీర్మానము అను తీర్మానించినది.

తీర్మానములు

౧. శ్రీ ఈవ్య ౫ టి రాఘవేంద్రరావుగారియొక్కయు వరంగలు జైలులో రాజకీయ నిర్బంధితులుగానున్న శ్రీ డి. యచ్. దేశాయి గారియొక్కయు ఆకస్మిక మరణమునకై ఈ కమిటీవారు తమ విచారమును తెలియచేయుచు వారి కుటుంబములకు సానుభూతిని తెలుపుచున్నారు.

౨. శ్రీ యుక్త దేశాయి గారు వరంగల్ జైలులో డిటెన్యూగానున్న కాలమందే మిక్కిలి జబ్బుపడి యుండిరి. ప్రభుత్వమువారు కిరి జబ్బుపడియున్న రాజకీయ నిర్బంధితులను శ్రీ దేశాయిగారిని ఏమాత్రం ఆలస్యం చేయకుండ వదలి వేయవలసి యుండెను. మనదాసస్థలో కూడ వారి స్థితిపై ప్రభుత్వము వారు అవలంబించిన ధోరణి సమంజసముగా లేదు ఈ విషయములో ప్రభుత్వము వారు మా హించిన వైఖరి మిక్కిలి అసంతృప్తికరము గానున్నదని యీ కమిటీవారు భావించుచున్నారు.

౩. ఈ సంవత్సరం ప్రభుత్వము వారు వరంగల్ జిల్లాలో [illegible] వస్త్రములు, ఆహార పదార్థములు [illegible] వరంగల్ జిల్లాకు సంబంధించినంత వరకు [illegible] సంపాదించుకొనుటకు [illegible] ప్రభుత్వము వారి సహాయముపై ఆధారపడి యుండవలసి [illegible] కాలము మించిపోవుచున్నందున [illegible] ప్రభుత్వము వారు [illegible] ప్రభుత్వము వారి దృష్టికి తెచ్చుటకు ఈ కమిటీవారు ప్రభుత్వము వారిని కోరుచున్నారు.

౪. గ్రామములందు సంచారము చేయు ప్రభుత్వాధికారులు రైతుల నుండి [illegible] పదార్థములను తీసుకొనుటు [illegible] ప్రభుత్వము యొక్క శాసనమునకే విరుద్ధము గావున [illegible] ఈ కమిటీవారు ప్రభుత్వము వారిని కోరుచున్నారు.

౫. గత సంవత్సరం [illegible] పశువుల మేపు [illegible] రైతులు చాల యిబ్బంది పడుచున్నారు. ఈ సంవత్సరము ఈ జిల్లాలో [illegible] ప్రభుత్వం ప్రచారం చేయుచున్నందున [illegible] ప్రభుత్వము వారిని ఈ కమిటీవారు కోరుచున్నారు.

గత సంవత్సరము ప్రభుత్వం ఈ సౌకర్యము కల్పించేరనే [illegible] ప్రభుత్వమును కోరుచు ఈ సంవత్సరము అప్పుడే ప్రారంభించినందున [illegible] ప్రభుత్వం తప్పక [illegible] ఈ కమిటీవారు ప్రభుత్వము వారిని కోరుచున్నారు.

౬. కార్యసమితి [illegible] అంకితోత్సవము [illegible] శ్రీ [illegible] తెలుపుచున్నారు.

ఇట్లు
[illegible]
[illegible]

కళాసులసమ్మె

(గ్వా-వి-) ఖమ్మం.

ఇటీవల మార్కెట్టు కమిటీవారు "ధాన్యము తూకముగా నే యా ఏదలయునుగాని కొల్తగా వ్యాపారము జరుపరాదు" అని ప్రకటించియుండిరి. దీనివల్ల కళాసులకు పనియొక్క ఎయ్యెను. అందుమీద కళాసులు కమ్మకర్త యజమానులను తమకిచ్చు ప్రతిఫలమును వృద్ధిచేయవలసినదిగా కోరిరి. అందుకువారు మార్కెట్టు కమిటీవారిచే నిర్ణయింపబడిన ఫలమును తాము హెచ్చించవీలు లేదనియు, ఆ కమిటీవారినే కనుగొనవలెననియు చెప్పిరి. మార్కెట్టు కమిటీవారు కళాసులకు కష్టమును విచారించుటకు [illegible] కళాసులు తమ కష్టము [illegible] నిర్మించుకొనిరట. [illegible] ప్రతిఫలమును హెచ్చించుట చాలా న్యాయమని [illegible] అధికారులు వారికష్టములు [illegible] కళాసులు పాల్గొనిరి.

శ్రీ ప్రతాపరుద్రాంధ్రభాషా నిలయము

నల్లగొండ తాలూకాలో పానగల్లునందున్న శ్రీ ప్రతాపరుద్రాంధ్రభాషానిలయమునకు ఈ సంవత్సరమునకు అధికార్యక్షమాసమందు రామగిరినివాసులైన శ్రీ పులిజాల రంగారావుగారలు, శ్రీ యం. నారాయణరెడ్డిగారలు, శ్రీ గోపాల్ రెడ్డిగారలు (నల్లగొండ) గారి సహాయమున గ్రంథాలయము ప్రకటింపబడినది. పైవారికి గ్రంథాలయము కృతజ్ఞత తెలుపుచున్నది.

శ్రీ దిక్షాసంజి నిజశ్రేష్ఠులగు శుకవారము కీర్తిశేషులైన శ్రీ అంగలూరి శ్రీనివాసాచార్యులుగారు గత వత్సరము ఈ గ్రంథాలయమునకు గ్రంథపాలకులుగను, ఈ సం|| సహాయ కార్యదర్శిగానుండి గ్రంథాలయమునకు [illegible] చేసిన సేవ అపారము. వీరు ఈ సం|| [illegible] అకస్మాత్తుగ మరణించిరి. గ్రంథాలయమునకు మరియు గ్రంథాలయ కార్యవర్గమునకే కాక గ్రామమునకుకూడా తీరని నష్టము [illegible] శ్రీ కే. రాంరెడ్డిగారు వారిదానము [illegible] మా అందరి కృతజ్ఞతలను [illegible] గ్రంథాలయము [illegible] గ్రంథాలయ కార్యవర్గమువారు [illegible] భగవంతుని ప్రార్థించుచు సానుభూతిని సభ గుర్తించినది.

ఇట్లు
యం. రామలింగాచారి
అధ్యక్షుడు

రాయలసీమలో సర్ విజయగారి సంచారము

కాశీ, జూలై ౧౧

విజయనగరమహారాజకుమార్ సర్ విజయగారిట్లు ప్రకటించినారు:

"రాయలసీమలో నేను సంచారము చేసెదనని యిదివరకు వాగ్దానము చేసినాను. ఆ వాగ్దానమును చెల్లించవలెననియు రాయలసీమలో ఆంధ్రులను దర్శించవలెననియు నేను ముఖ్యముగా కోరుచున్నాను. దీనినిగురించి నేను ఆవంత్రకమునందు [illegible] రావు, కోటిరెడ్డి, పి. వే. [illegible] రావుగార్లకిదివరకే వ్రాసితిని. [illegible] రాయలసీమలో సంచారము [illegible] కృతజ్ఞుడనై యున్నాను."

నవహ్యాంధ్ర మహాసభ కార్యకారిణీవర్గము

౧-వరద రంగారావుగారు హైకోర్టువకీలు ౨-పటేల సూర్యప్రకాశరావుగారు ౩........ ౪ రామకృష్ణశాస్త్రిగారు ౫-యం. నారాయణరెడ్డి గారువకీలు ౬-రావి నారాయణరెడ్డిగారు ౭ అనుమల్ల నృసింహారెడ్డి గారువకీలు ౮-యం. రామచంద్రరావు గారు హైకోర్టువకీలు ౯-చిక్కపల్లి రామచంద్రరావుగారు ౧౦-కంది శ్రీనివాసరావుగారు ౧౧-మాడపాటి హనుమంతరావు పంతులుగారు హైకోర్టువకీలు ౧౨-మం-వర్షి [illegible] రావుగారు ౧౩-బూర్గుల రాంకిషన్ రావుగారు బి.ఏ.బి.ఎల్ ౧౪ శ్రీనివాసరెడ్డిగారు కార్యనిర్వాహకవర్గనియామకములో [illegible] అనుగమనించక కేవలము గౌరవకర్యాలనుగల ప్రత్యేకానుభవమును ఉద్యమమునకు ప్రస్తుత [illegible] గల అనుభవము నలక్ష్యమందుంచి నియమించనైనది. త్వరితకాలములో ఉపాధ్యక్షాదిఅధికారుల నామములకు ప్రకటించబడును. గత సంవత్సర కార్యదర్శి చిక్కపల్లి రామచంద్రరావుగారిని తాత్కాలికముగా పనిచేయుటకు కోరనైనది. కార్యదర్శి సంయుక్త కార్యదర్శి నియామకము వరకు వీరే పని చేయుదురు. నేను కార్యస్థానమునకు దూరముగానుండుటవలన నాకు సమీపస్థులగు శ్రీ పరిటాల సూర్యప్రకాశరావుగారిని ప్రత్యేక కార్యదర్శిగా నియమించుకొననైనది.

ఇట్లు
మా|| రా|| కోటీశ్వరరావుగారు
అధ్యక్షుడు.

[ఇరువు(3) సభాశాఖలలో ఎవ్వరిపేరును సూచింపక మాకు వార్త నుపంపినారు. అవి ఉపాధ్యక్షుల కై వదలినవగుచు గనబడుచున్నవి.
గో. ప]

దేశంలో ధాన్యంస్థితి

సంతృప్తికరంగానే ఉన్నదట

క్రొత్తఢిల్లీ జూలై ౧౦

శ్రీ ఎన్. ఆర్. సర్కారుగారు నైపాయి కార్యనిర్వాహక సమితి సభ్యుని అధ్యక్షతన ధాన్య పరిస్థితిని గూర్చి ఆలోచించుటకు భారత ప్రభుత్వము వారొక సభ నేర్పాటుచేసినారు.

మొత్తముమీద ప్రజావసరాలకు తగినంత ధాన్యము కలదని [illegible] ధాన్యము ఎగుమతికి [illegible] అందు [illegible] ఉత్తరువునిచ్చారు. ధాన్యము నిలువచేయుమార్గము [illegible] ఆలోచించబడినది.

వర్తకులకు మహాత్ముని సలహా

గాంధిమహాత్ముడు జూలై ౧౨వ తేదీన హరిజన్ పత్రికలో ఇట్లు వ్రాసినారు:-

"ధాన్య వర్తకులనుగురించి మిక్కిలి విస్తారముగా సాధారణముగా [illegible] ప్రభుత్వము [illegible] అన్నారు. ఈ వర్తకులకు [illegible] ప్రభుత్వమువారికే [illegible] ఇంకేమైనా [illegible]?"

ఈ ప్రశ్నకు న్యాయమైనది అంగీకరించవలెను. [illegible] ప్రభుత్వము వారికి [illegible] ప్రభుత్వము [illegible] ధాన్యము [illegible] ప్రభుత్వమునకు [illegible] ప్రభుత్వము వారిదే [illegible] జిల్లాలలో ప్రారంభము చేయవలెను. ఈ విషయములో [illegible] ధాన్య ప్రజలందరు దేశమంతటను బయలుదేరకతప్పదు.

బర్మాగవర్నమెంటు నివేదిక

ప్రస్తుతం ప్రకటింపబడదట

లండను, జూలై

ఇటీవల బర్మాలో జరిగినసంగతులను బాగుగా తెలిసినవారలు గాబట్టి వారినుండి ప్రభుత్వానికి తెలియచేయుటకు [illegible] బర్మా గవర్నరు సర్ డార్మన్ స్మిత్ [illegible] దేశానికి వచ్చిరి. కాని వారివలన ప్రస్తుతం ప్రకటింపబడదని [illegible] తెలి[illegible].

[illegible] మాటయిచ్చుటకు [illegible] సర్ రెజినాల్డు [illegible] ఉపన్యాసమున [illegible] చెప్పెను.

గోలకొండపత్రిక

చిత్రభాను సం॥ర ఆషాఢ శు॥ 3 గురువారము

మహిళా విద్యాపీఠము

గతవారము బొంబాయిలో స్థాపితమైన శ్రీమతి నాథీబాయి దామోదరథాకర్సే హిందూస్థానీ మహిళావిద్యాపీఠములో నిస్నాతకులకు విద్యోపదేశమును గౌ. యస్- ఆర్- సర్కారుగారు ఇచ్చిరి- ఈవిద్యాపీఠానికింత పెద్ద పేరున్నను జనులు దీనిని కర్వేవిద్యాపీఠమని సంక్షిప్తముగా అంటూఉందురు- కారణమేమనగా ఈవిద్యాపీఠానికి పితామహులైనవారు కర్వేగారను మహారాష్ట్ర మహాశయులు- వారు ధనికులు కారు- ఉద్యోగులు కారు మొట్టమొదలు పలుకుబడికూడా లేనివారు- గొప్ప ప్రొఫెసర్లనికాని, పరిశోధకులనికాని, ప్రసిద్ధిగాంచినట్టి వారును కారు- రాజకీయనాయకులు కానేకారు- ఇట్టి నేతి నేతి అనేకత్వమునకు గురియైన వీరి పేరుతో ఈవిద్యాపీఠమునుచ్చరించుట యెందులకు? అదే వీరిజీవితరహస్యము- వీరు ఇంచుమించు ౫౦ ఏండ్లక్రిందట ఒక్క ఉన్నతపాఠశాలను స్థాపించి నడిపించిరి- వీరుస్థాపించిననాటి మాటఅట్లుండ ఈనాడుకూడా మాతృభాషకు పాఠశాలలో గౌరవము ద్వారా అర్హస్థానము లభించలేదు- ఈనాడు ఉర్దూవిద్యాపీఠమనునదొకటి … అదెందుకేర్పడినదో ఎవ్వరికినిసరిగ్గా బోధయగుటలేదు- అందులో అనువదానికేమర్థమో ఏమో- షుమారు ౫౦ ఏండ్లనాడు విద్యను చదువు మాతృభాషలలో నేర్పించే పాఠశాలకెంత గౌరవముంటుందో? … గౌరవము ఉండకపోనీ కర్వేపండితుడు దానియందే ప్రధానముగా విద్యాబోధన జరిపించెను- దానితోపాటు ఇంగ్లీషునకూడా ఏర్పాటుచేయించెను- ఇప్పటికిని ఈమహిళావిద్యాపీఠమునకు చెందిన అన్నిపాఠశాలలలోను బాలికలమాతృభాషకు ప్రాధాన్యతనిచ్చి ఇంగ్లీషును దానితోపాటుగా చెప్పించు ఏర్పాట్లుచేసియున్నారు-

కర్వేగారుస్థాపించిన ఉన్నతపాఠశాల వృద్ధిపొంది శాఖోపశాఖలుగా మారెను- తుదకు వారు ఒకవిద్యాపీఠము నే ఏర్పాటుచేసిరి- దానికై వారు దేశమందు మూలమూలలనుండు చిన్న చిన్న పట్టణాలనుగూడా వదలకుండా దర్శించుకొని చందాలుప్రోగుచేసిరి- వారిపట్టుదల ఒకతపస్సువంటిది- … అటికి వ్యర్థముగాపోదని మనప్రాచీనులవిశ్వాసము- కర్వేగారితపస్సుకూడా అట్టి సఫలతనే పొందెను- వారికి ఒకపెద్దదాత దొరికెను-దామోదరథాకర్సే అనువారు వారుచేయుచున్న సేవను మెచ్చుకొని ౧౫ లక్షలరూపాయిలను ఆవిద్యాపీఠానికిచ్చి దానిపేరు తమతల్లిగారగు నథీబాయి గారి స్మారకముగానుంచవలెనని కోరిరి- అందుచేతనే ఈమహిళావిద్యాపీఠానికి ఆపేరుకలుగుటకారణమయ్యెను- దాత తనపేరుపెట్టించుకొనలేదు- తనతండ్రి పేరుపెట్టించలేదు తనమాతృదేవతపేరుపెట్టి మాతృఋణము నుండి విముక్తుడగుటయేగాక మాతృభాషా ప్రాముఖ్యతను భారతీయ స్త్రీపురుషులకందరికిని దానిద్వారా బోధపరిచెను- ఈవిధముగా ప్రజలు ద్రవ్యసహాయము చేసినను బొంబాయి ప్రభుత్వమువారు సంవత్సరానికి ౫౦౦౦ రూపాయీల … మాత్రమే పెట్టుచున్నారనిన్ని వారు తమకర్తవ్యాన్ని సరిగా నిర్వర్తించచలేదనిస్పష్టమగుచున్నది- స్త్రీవిద్యయించుమించు శూన్యప్రాయముగా ఉన్న మనదేశమందు దానికై ప్రత్యేకసహాయము ప్రోత్సాహముచేయుట అవసరము- అట్లనుటచేత ప్రతిబాలికపై ఏటేట ౧౦౦౦ రూపాయిలవరకు వ్యయముచేసి ఒకనామకార్థపు శాఖలపెట్టండి- అనిచెప్పుటకాదు- ప్రాథమిక మాధ్యమికతరగతులలోను ఉన్నతపాఠశాల తరగతులలోను ఎక్కువగావిద్యావ్యాపకముచేయుటకై విరివిగావ్యయముచేయవలెనని అభిప్రాయపడుచున్నాము-

హైదరాబాదు రాష్ట్రములో బాలికలకు వారిమాతృభాషలందే విద్యచెప్పించు సర్కారీమాధ్యమిక పాఠశాలఒక్కటికూడాలేదు- ప్రధానముగా మాతృభాషలోచదువుచెప్పించు మాధ్యమిక పాఠశాలఒక్కటియైనా ఉన్నదా అంటే అదియులేదు- ఇక ఉన్నత పాఠశాలలమాట నెత్తుకొనగూడదు- సుప్రైమరీతరగతులలో మాతృభాషలకుస్థానమిచ్చినామని ప్రభుత్వమువారు చెప్పుచున్నారుకాని అది చాలదని అందరును అభిప్రాయపడుచున్నారు. కళాశాలలలో హిందూస్త్రీలసంఖ్యఎంతఉన్నదో మాకు తెలియదు- కాని వారిసంఖ్య నూటికి ౧౦ కూడా లేనట్లు వినుచున్నాము ఈవిషయమై పొరపాటు కావచ్చును-అగుచో సవరణచేసుకొనుటకు సిద్ధముగా ఉన్నాము. ఆవివరములను ఎవరైనా తెలుపువారుండవలెను- నిజాంకాలేజీలో చేరినవారందరును హిందూస్త్రీలే- వారిసంఖ్య అక్కడ విరివిగాఉండుచూవది ఏది-కారణమేమి? బాలికలు మొదటినుండియు ఇంగ్లీషును తమమాతృభాషగా నేర్చినారు-ఉర్దూను నేర్వలేరు- అయితే ఉర్దూనెందుకు నేర్వరాదు-పరదేశభాషనే నేర్వవలెనా? దేశీభాషయగు ఉర్దూను నేర్వరాదా? అనవచ్చును- ఇంగ్లీషువారిప్రభుత్వము ఆగిపోతే ఇంగ్లీషుపోతుందేమో! లేక అప్పటికిన్నీ పోదోయేమో? ప్రపంచవ్యాపారభాషగా ఇంగ్లీషు ఏర్పడింది జపానువారికేమివచ్చిందో వారున్నూ ఇంగ్లీషువారిని దినమూ తిట్టిపోయుచున్నను తమ ఉన్నత విద్యాలయములలో ఇంగ్లీషుభాషను నిర్బంధద్వితీయభాషగా చెప్పించుచున్నారు- ఇంగ్లీషుభాష … భాషఅయ్యెను- ఇంగ్లీషు బ్రిటిషిండియా అంతటను ఉండునదయ్యెను- మనబాలికలకు బ్రిటిషు ఇలాకా బాంధవ్యాలు లేక … ఉద్యోగాలు, అవకాశాలుండెను- హైదరాబాదు ఉర్దూలో అనేక పారిభాషిక పదాలు అదేపనిగా ఏటేట ౧౨,౦౦౦.. పదానికి … అణాల ప్రకారము వ్యయముచేసి సృష్టిచేయుచూవచ్చిరి- లిపి దేవనాగరితో భిన్నించెను- తమ మతగ్రంథములు దేవనాగరిలిపిలో ఉండినవయ్యెను- … దేవనాగరి లిపి, మాతృభాషాలిపి, ఆంగ్లలిపి, పార్సీ లిపి, ఇన్నిలిపులను నేర్చుకొనగలుగుదురా? మన రాష్ట్రములో బాల్యవివాహ నిషేధము లేదు … సనాతనవా … ౧౨ సం.. … పెండ్లిచేసుకొను సహ హిందూబాలికలు ఉర్దూను … నేర్చుకొనుటకు ఉత్సాహపడరు … తల్లిదండ్రులను పిలిపించగా అభిప్రాయపడినది మీ మెరుగుదుము- బాలికలకు ఉర్దూలిపిబదులు హిందీలిపిని నేర్పుకొనవచ్చునని సెలవిచ్చితే కొంతసుముఖతఏర్పడవచ్చుననియు పలువురభిప్రాయపడుచున్నారు- మనప్రభుత్వమువారు బాలికలపై యిబ్బందులు సకారణమైనవా కావా? సంకుచితములా కావా? అను విషయమును తేల్చుకొని ఈకొద్దిపాటిసవరణకు అనుజ్ఞయిచ్చుచు ఉన్నతపాఠశాలలలో నిర్బంధ ద్వితీయభాషగా ఉర్దూను నాగరిలిపిలో చదువునట్లు ఏర్పాటుచేయవచ్చును.

యస్- ఆర్. సర్కారుగారు తమ స్నాతకోపన్యాసములో కొన్ని అమూల్యమగు భావములను ప్రకటించినారు- ఇంతవరకు బాలురవిద్యావద్ధతుల ప్రతిబింబముగానే బాలికలవిద్యనుకూడా ఏర్పాటుచేసినారని వారుఅభిప్రాయపడినారు- బాలికలకును వృత్తివిద్యను చెప్పించవలెనని వారభిప్రాయపడినారు. సాధారణముగా ఇప్పుడు బాలికలపాఠశాలలలోనం గీతము, కుట్టుపని, డ్రాయింగు, అల్లకం అనునవినేర్పుదురు- ముందుజీవనములో ఒకకుట్టుపనితప్పితే తక్కినవానివల్ల వారికి ఆర్థికలాభముకలుగుటలేదు. గృహపరిశ్రమలద్వారా స్త్రీలుగౌరవజీవనము గడిపి పురుషులఆదాయమునకు తమఆదాయము తోడ్పడునట్లుచేయవలెను- మన దేశము చాలా దరిద్రదేశమని అందరికిని తెలియును ఇట్టిబీదదేశములో రాటములతో వడకుట, మగ్గాలపైనేయుట, రంగుల నద్దుట, రంగులనుచేయుట, తేనెటీగల పెంచి తేనెను సిద్ధముచేయుట పాడినివృద్ధిచేయుట, మాల్టులను సిద్ధముచేయుట, పండ్లను ఊరగాయలుగాను, మురబ్బాలుగాను సిద్ధముచేసిఅమ్ముట ఇవన్నియు స్త్రీలుచేయదగినవి- ఇట్టివన్నియు స్త్రీవిద్యయందు నేర్పించవలసియుండును_కానిలాభములేని ఉప్పువిద్యను నేర్పించిన కొన్నిసమయాలలో విద్యావతులైనవారు తమవిశిష్టతను తెలుపుకొనుటకు కొప్పులు, పిన్నులు, పౌడర్లు, గోరుపెదవిరంగులు, బెత్తెడెత్తుగల మెట్టుబూట్లు, మున్నగు వ్యసనయుక్తమగు వేషములు వేసుకొందురు.

ఇతరదేశాలలోని స్త్రీజనోద్యమములనుజూచి మన మహిళాసంఘములు మనదేశవాతావరణమునకు దేశాచారములకు అనుగుణ్యమగుపద్ధతిపై తమ సంఘాలనునడుపవలెనని యస్. ఆర్- సర్కార్ గారు అభిప్రాయమిచ్చిరి- ముఖ్యముగా చీనా రష్యాస్త్రీలదేశాభిమానమును మనస్త్రీలుగమనింపవలెనని వారభిప్రాయపడినారు- అదినిజమే- ఈరెండు దేశాలును ఏష్యాఖండములోనివే- రష్యా ఎక్కువగా ఏష్యాఖండములోనే ఉన్నది- ఈరెండుదేశాలును మనవలెనే నిన్నమొన్నటివరకు చాలాహీనస్థితిలో నుండెను- ఇప్పుడవిచాలావృద్ధికి వచ్చినవి మనముఅట్లువృద్ధికి రావలయునని అవిదారిచూపుచున్నవి- భారతీయస్త్రీలవృద్ధియే మొత్తము దేశాభివృద్ధి-

కీ॥ శే॥ శ్రీనివాసరావు శర్మగారు

హైదరాబాదు ప్రజాహితజీవనములో మంచిశ్రద్ధవహించి శక్తికొలది సేవజేసినవారిలో శ్రీనివాసరావుశర్మగారొకరు. వీరు కీ॥ శే॥ … మూర్తి కేశవరావుగారిఅల్లుడు- వీరు … స. ని. రా. మహారాష్ట్రమహాసభ … వహించియుండిరి- హైదరాబాదు రాజకీయసభ స్థాయిసంఘ కార్యదర్శిగానుండిరి- అనేకసంస్థలకు కార్యదర్శిగాపనిచేసిరి. స్వయముగా కుట్రలుగాని కిటుకులుగాని యెరుగని శాంతిజీవి- … కుంఠితమభావములను ప్రకటించుధైర్యముకలవారు- వీరు కొంతకాలమునుండి జబ్బుపడియుండి చికిత్సకై బొంబాయికి వెళ్ళి అచ్చటనే మరణించిరన్న వార్త … జాహితసంస్థలకు చాలా … కలిగించెను … బహుశా ౪౫ ఏండ్లలోపలనే … ఇంకనుబహుకాలము వారిసేవలచే ప్రజలు లాభము పొందవలసియుండెను- కాని దైవఘటనయిటుండెను- వారిఆత్మకు శాంతిని వారికుటుంబానికి ఓర్పును ప్రసాదించుటకై పరమేశ్వరుని ప్రార్థింతుము-

విజ్ఞానవర్ధని.

ద్వంద్వగుణము

జహాంగీరు చక్రవర్తికాలమున ఇస్లాంమతమును పుచ్చుకొన్న హిందువులకు (యూనియా) దినబత్తెము ఏర్పాటుచేసియుండిరి. కాదీఅలో కొందరుముసల్మానులైతే వారిని వదలివేయుచుండిరి. … రాజ్యపాలనకాలములో రాజౌరీపట్నంలోని హిందువులు తురకపిల్లలను హిందువులుగా శుద్ధిచేసి పెండ్లాడుచున్న సంగతి చక్రవర్తికి తెలిసెను-ఇకమందట్టుచేయువారికి కఠినశిక్ష అని శాసించెను-దీన్నిబట్టి అతడు హిందూద్వేషి అంటారేమో?

మరియీవిషయాలనుబట్టి ఏమంటారు-రాఖీ … మొట్టమొదటిసారి జహాంగీరు అంగీకరించెను- రాజపుత్రవీరాంగనపంపిన రక్షికనుకట్టుకొని ఆమెకు కృతకసోదరత్వ మంగీకరించి ఆమెను మరొకముస్లిం సర్దారునుండి రక్షించెను- దసరాపండుగనాడు జహాంగీరు చక్రవర్తి తన సైన్యాన్ని ఏనుగులను అంగరంగాలంకరించి పరిశీలనచేయుచుండెను- దీపావళినాడు తనదర్బారులో జూదమాడుటకు సెలవిచ్చెను-చక్రవర్తిని చూచి చాలామందిముస్లిం సర్దారులును ముస్లిం స్త్రీలును హిందువుల పండుగలలో పాల్గొనుచుండిరి

… … …

మహాపండితులు

షాజహాన్ చక్రవర్తికాలములో అనేకప్రసిద్ధ సంస్కృతవిద్వాంసులు విలసిల్లిరి- అందు ముఖ్యులు నిర్ణయసింధుకర్తయగు కమలాకరభట్టు-ఋగ్వేదవ్యాఖ్యాతయగు కవీంద్రాచార్యులు, జగ … పండితరాజు … జగన్నాథరాయలు, జ్యోతిశ్శాస్త్రపారంగతుడగు నిత్యానందుడు, పార్సీ అరబీభాషలలోని జ్యోతిశ్శాస్త్రపదములకు సంస్కృతనిఘంటువువ్రాసిన వేదాంగరాజ అనువారు, సుప్రసిద్ధశాస్త్రకారుడగు మిత్రమిశ్రుడు మున్నగువారు. … … …

పర్షియాపేరు

హిందూస్థానమందలి "పరశు"జాతివారిలోనివాడే పరశురాముడనియు, ఆకరణమువారే పశ్చిమానికివెళ్లి అచ్చటనిలిచిపోయిరనియు అందుచేతదానిని పరశుదేశమనిరనియు, దానికే … అనియు … ఫారిస్ అనియు, … పర్షియా అనియు అనుచున్నారనియు కొందరు పరిశోధకుల అభిప్రాయము-పర్షియాలో యూఫ్రటీస్ నదిపేరు యూ-ఫరత్ అనుదానినుండి ఏర్పడెనందురు-

… … …

పాకిస్థాన్ వాదము వదలుకొనుటకై ఆచారిగారికి విజ్ఞప్తి

పాట్నా జూలై౧౪-

అఖిలభారత కాంగ్రెసుపరిషత్సభ్యుడు జగత్ నారాయణలాల్ యం యల్-ఏ-గారు ఈ దిగుబ్రకటన చేసినారు-

రాజగోపాలాచారి గారుతమవాదం విడువకుండ కాంగ్రెసునుంచి రాజీనామాయిచ్చిపోయి కాంగ్రెసుకుతనభావమునకు మార్చుకొనుటకై ప్రచారము సాగించ నిశ్చయించినారు- వారిస్వార్థత్యాగాన్ని యెవ్వరుకాని సందేహించజాలరు- కాని వారుచేస్తున్నత్యాగము ఒకసిద్ధాంతముకొరకు కాక … ఈసూత్రముప్రకారము దేశమునుద్ధరించుటవల్ల చాలా అనర్థాలుకలుగునని ఆయనకు తెలుసును-కాని ఆసూత్రాన్ని ఇప్పుడంగీకరిస్తే తరువాతవారేవద్దందురని వారుభావిస్తున్నారు-ఇటీవల … చెప్పిన ఉపన్యాసాలు విన్నయెడల తమఅభిప్రాయాలనుమార్చుకో దలచినది-కాని ఆచారిగారు సృష్టించుకొన్న భావకల్పననుంచి తప్పించుకొనరాకున్నారు-… జమాన్ గారిటీవల పాకిస్థానము ఇస్లాంవ్యాప్తికి మెట్టుఅని వ్రాసినారు-

